చందూర్‌లో ప్రచారంలో భాగంగా బజ్జీలు వేస్తున్న మాజీ సర్పంచ్ సాయారెడ్డి

ఇందల్వాయి మండలం లోలంలో మురుకులు తీస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భీమ్‌గల్ పట్టణంలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

డిచ్‌పల్లి మండలం దూస్‌గాంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నిరికొండ మండలం కొండాపూర్‌లో...

కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్‌లో..

రూరల్ మండలం ముత్తకుంటలో..

బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం

నమస్తే తెలంగాణ, యంత్రాంగం, మే 11 : బీఆర్ఎస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌తోపాటు జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు శనివారం ఇంటింటికీ తిరుగుతూ, కరపత్రాలు పంచుతూ ముమ్మర ప్రచారం చేశారు. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి, అమలుచేసిన సంక్షేమ పథకాలను వివరించారు. బీజేపీ, కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయడంతో విఫలయ్యాయని విమర్శించారు. కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

బోధన్ మండలం అమ్దాపూర్‌లో..

ఏర్గట్ల మండలం బట్లాపూర్‌లో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కోటగిరి మండలం కొత్తపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆర్మూర్ పట్టణంలో..

వేల్పూర్ మండల కేంద్రంలో ఉపాధి పనుల వద్ద ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోధన్ పట్టణం శక్కర్‌నగర్‌లో గులాబీ టోపీలు ధరించి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు

రూరల్ మండలం లక్ష్మాపూర్‌లో..

పోలింగ్ నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు

వినాయక్‌నగర్, మే 11 : ఈనెల 13న నిర్వహించే పోలింగ్ నేపథ్యంలో జిల్లాలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సీపీ కల్మేశ్వర్ సింగెనవార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు బూత్‌ల వద్ద ట్రాఫిక్ దారి మళ్లింపు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా ట్రాఫిక్ డైవర్షన్ ఉంటుందని, వాహనదారులు సహకరించాలని కోరారు.

ఎన్నికల సామగ్రి పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

డిచ్‌పల్లి, మే 11 : నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సామగ్రి పంపిణీకి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆదేశాల మేరకు డిచ్‌పల్లిలోని సీఎంసీ మెడికల్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఆదివారం ఉదయం నుంచి నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాలకు సంబంధించిన పోలింగ్ అధికారులకు ఎన్నికల సామగ్రిని పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు.

దేశద్రోహుల పార్టీ కాంగ్రెస్‌ను బొందపెట్టాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

వినాయక్‌నగర్, మే 11 : దేశద్రోహుల పార్టీ అయిన కాంగ్రెస్‌ను బొందపెట్టాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లాకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రేవంత్ అంటే కొత్త బిచ్చగాడు.. మతిపోయి ఉన్నాడని, 40 ఏండ్ల అనుభవం ఉన్న జీవన్‌రెడ్డికైనా బుద్ధి ఉండాలని ధ్వజమెత్తారు. తెలంగాణకు కేంద్రం ఏమి ఇచ్చిందో చెప్పడానికి తాను సిద్ధంగా ఉన్నానని, ఓటుకు నోటు దొంగ రేవంత్ సిద్ధంగా ఉన్నావా అని ప్రశ్నించారు. 7 వేల కోట్ల రూపాయల్లో కొడంగల్, నల్గొండకు వేల కోట్లు పంపి, మిగిలినవి ఇటలీ కాంగ్రెస్ నాయకులకు, ఢిల్లీకి తెలంగాణ సొమ్మును దోచిపెడుతున్నారని ఆరోపించారు. సమావేశంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

● **ఓటు హక్కు వినియోగంలో యువత కీలకపాత్ర పోషించాలి -** ఖలీల్‌వాడి, మే 11 : లోక్‌సభ ఎన్నికల్లో వంద శాతం ఓటింగ్ జరిగేందుకు యువత కృషి చేయాలని జిల్లా యువజన అధికారిణి శైలి బెల్లాల్ విజ్ఞప్తి చేశారు. యువతీ యువకులు ఓటు హక్కు వినియోగించుకోవడంతో పాటు తమ గ్రామంలోని అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని కోరారు.

● **ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం -** డిచ్‌పల్లి/ కోటగిరి, మే 11 : ఇంటర్‌లో చేరేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని డిచ్‌పల్లి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ గణేశ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దూరప్రాంత బాలికలకు కళాశాల వసతిగృహంలో 100 మందికి సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మహ్మద్ ముబీన్ తెలిపారు. మైనార్టీలకు 60 సీట్లు, బీసీలకు 10, ఎస్సీ, ఎస్టీలకు నాలుగు చొప్పున, ఓసీలకు రెండు సీట్లు ఉన్నాయని వివరించారు. మరిన్ని వివరాల కోం 9154365020 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

● **అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి-** కోటగిరి, మే 11 : ఎన్నికల్లో తమ ఓటు హక్కును అర్హులందరూ తప్పకుండా వినియోగించుకోవాలని కోటగిరి సెక్టార్ ఆఫీసర్ ప్రమోద్ అన్నారు. కోటగిరిలో శనివారం సదస్సును ఏర్పాటు చేసి ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.

● **ముగిసిన యోగా శిబిరం -** రుద్రూర్, మే 11 : మండలకేంద్రంలో పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో వారంరోజులుగా కొనసాగిన యోగా శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. వారం రోజుల పాటు చిన్నారులకు నగరేశ్వరాలయంలో ఉదయం 5.30 నుంచి 9.30 గంటల వరకు యజ్ఞం, యోగాసనాలు, ధ్యానం, కర్రసాము, సంస్కృతం, మాథమాటిక్స్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి, హనుమాన్ ఆలయంలో మనుమాన్ చాలీసా పారాయణం, గోశాలలో గోవులకు దాణ అందజేశారు.

హామీలతో మోసం చేసిన కాంగ్రెస్

ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి


ఇస్సాపల్లిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్/ నందిపేట్/ మాక్లూర్, మే 11: అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఆర్మూర్ మండలంలోని ఇస్సాపల్లి, నందిపేట్ మండలంలోని వెల్మల్, అయిలాపూర్, కౌల్‌పూర్, మాక్లూర్ మండలంలోని ముల్లంగి, గొట్టుముక్కుల గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ, హామీలను అటకెక్కించిందని మండిపడ్డారు. ఇప్పటి వరకు పింఛన్ల పంపిణీ చేయలేదని, రూ.500కే సిలిండర్ ఇవ్వడంలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలు, తాగునీటి కష్టాలు మొదలైనట్లు తెలిపారు. ప్రజల కోసం పనిచేసే బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్‌కే ప్రజలు పట్టం కడుతారు

నిజామాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి

రెంజల్, మే 11: గంగా జమునా తహజీబ్ అన్న సిద్ధాంతం గల బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు పట్టంకడుతారని, తమకు పోటీ బీజేపీతోనేనని కాంగ్రెస్‌తో కాదని నిజామాబాద్ లోక్‌సభ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో శనివారం రెంజల్ మండలం సాటాపూర్ గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. ఎంపీగా గెలిచిన అర్వింద్ ఐదేండ్లలో పార్లమెంటులో ఏనాడూ సమస్యలపై మాట్లాడలేదన్నారు. గత ఎన్నికల్లో ఇప్పటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డి తన స్నేహితుడు డీఎస్ కొడుకు అర్వింద్‌కు ఓటు వేయాలని చేసిన ప్రచారానికి సంబంధించిన వీడియోను ఓటర్లు గమనిస్తున్నారని గుర్తుచేశారు. ఎంపీగా గెలిస్తే రెంజల్ మండల అభివృద్ధికి మంజూరు చేసే నిధుల్లో అధిక ప్రాధాన్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గంగారెడ్డి, మండలాధ్యక్షుడు భూమారెడ్డి, గోపాల్‌రెడ్డి, డాక్టర్ తెలంగాణ శంకర్, ఖదీర్‌ఖాన్, వికార్‌పాషా, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీనే గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి మాట్లాడిన వీడియోను ప్రదర్శిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

తాళ్ల రాంపూర్ యువకులకు గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వేముల, షెలీనాయక్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న పోచారం

బీఆర్ఎస్‌లోకి చేరికలు

ఏర్గట్ల/ వర్ని/ సిరికొండ, మే 11 : బీఆర్ఎస్‌లోకి వలసల కొనసాగుతున్నాయి. ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శనివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి వేముల గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో బాస సుశీల్, రమేశ్, రాహుల్, నవీన్, అన్వేశ్, శ్రీకాంత్, జగదీశ్, రాహుల్ ఉన్నారు. వేల్పూర్‌లోని వేముల నివాసంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎనుగందుల రాజపూర్ణానందం, నాయకులు భీమనాతి భానుప్రసాద్, క్యాతం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ పట్టణం దేశాయిపేట్‌లో శనివారం నిర్వహించిన పార్టీ సమావేశంలో వర్ని మండలం సిద్ధాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బర్దావల్ షెలీనాయక్‌తో పాటు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బాన్సువాడ ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో వర్ని జడ్పీటీసీ హరిదాస్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బర్దావల్ గోపాల్, యూత్ అధ్యక్షుడు రామదాసు, నాయకులు ఖాండీసింగ్, ఖానానాయక్, బర్దావల్ రవీందర్ పాల్గొన్నారు.

సిరికొండ మండలంలోని దూప్యాతండాకు కాంగ్రెస్ నాయకులు మలావత్ మోహన్, రాజు నాయక్ శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్.. నాయకులతో కలిసి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సీఆర్పీఎఫ్ బలగాల కవాతు

ముబారక్‌నగర్ వద్ద కవాతు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ బలగాలు, పోలీసులు

వినాయక్‌నగర్/శక్కర్‌నగర్/భీమ్‌గల్/ మోర్తాడ్, మే 11 : లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా పలు సమస్యాత్మక ప్రాంతాల్లో సీఆర్పీఎఫ్ బలగాలు పోలీసులతో కలిసి శనివారం కవాతు నిర్వహించాయి. ఓటర్లు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ట్రైనీ ఐపీఎస్ చైతన్యారెడ్డి రూరల్ పోలీస్‌స్టేషన్ ఏరియాలో, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలోని ఏసీపీల పర్యవేక్షణలో సంబంధిత సీఐలు, ఎస్సైలు, సెంట్రల్ ఫోర్స్ బలగాలతో కవాతు నిర్వహించారు. సీఐలు విజయ్ బాబు, నరహరి, సతీశ్‌కుమార్, సురేశ్ పాల్గొన్నారు. బోధన్ పట్టణంలో ప్రత్యేక పోలీసు బలగాలతో ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. భీమ్‌గల్ పట్టణంలో సీఐ శ్రీనివాస్, మోర్తాడ్, కమ్మర్‌పల్లి మండల కేంద్రాల్లో ఎస్సైలు అనిల్‌రెడ్డి, రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి.

గెలుపు మనదే.. : వేముల

మోర్తాడ్, మే11: లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే గెలుపని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన మోర్తాడ్‌లో టీ తాగుతూ స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ముచ్చటించారు. ఎన్నికల ప్రచారం చేసిన తీరు, కులసంఘాలను కలిస్తే వచ్చిన స్పందన తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్‌దే గెలుపని, పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వేముల వెంట ఎంపీపీ శివలింగుశ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు కల్లెడ ఏలియా, బోగ ఆనంద్, ఇంతియాజ్ తదితరులు ఉన్నారు.

మోర్తాడ్‌లో స్థానిక నాయకులతో కలిసి టీ తాగుతున్న వేముల

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

నవీపేట, మే 11: అత్తగారి ఇంటికి పండుగ కోసం వచ్చిన ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఎస్సై యాదగిరిగౌడ్ కథనం ప్రకారం.. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం బ్రాహ్మన్‌గావ్‌కు చెందిన చించాలం తిరుపతి(39) ఈ నెల 10న మాక్లూర్ మండలం చిక్లి గ్రామానికి అత్తగారు నిర్వహించిన బీరప్ప పండుగకు భార్య, ఇద్దరు పిల్లలతో వచ్చాడు. తిరుగు ప్రయాణంలో ఒక్కడే వెళ్తుండగా.. జన్నేపల్లి బ్రిడ్జి వద్ద బైక్ అదుపు తప్పి తలకు బలమైన గాయాలయ్యాయి. జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మద్యం పట్టివేత

నవీపేట, మే 11: మండలంలోని ఆభంగపట్నం బాసర రోడ్డు నుంచి మోకన్‌పల్లికి మద్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై యాదగిరిగౌడ్ శనివారం తెలిపారు. 16 బీర్లు, 12 క్వార్టర్లను సీజ్ చేసి, మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ద్విచక్రవాహనం దగ్ధం

రెంజల్, మే 11 : మండల కేంద్రంలో శ్రావణ్‌కుమార్‌కు చెందిన బైక్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దహనం చేశారు. ఇంటి ఆవరణలో బైక్‌ను పార్కింగ్ చేసి ఉంచగా.. శుక్రవారం అర్ధరాత్రి దహనం చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", " ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

రుణగ్రహీత పేరు మరియు చిరునామా, కో అప్లికేంట్ మరియు గ్యారంటార్: 1) **M/s ఎలక్ట్రానిక్స్ బజార్ ప్లాజా**, Mpl.No.5-6-6, ద్వారకానగర్, పోచమ్మ గల్లీ, నిజామాబాద్-503001. **భాగస్తులు: శ్రీమతి ప్రియా చందోక్ & శ్రీమతి షీతల్ చందోక్,** 2) **M/s ఎలక్ట్రానిక్స్ బజార్ ప్రీమియం,**షాప్ నం. 39 & 40, ఖలీల్‌వాడి గ్రౌండ్ కాంప్లెక్స్, వినాయక్‌నగర్, హైదరాబాద్ రోడ్, నిజామాబాద్-503001. **(ప్రొప్రయిటర్ శ్రీ అమిత్ చందోక్)** 3) **శ్రీ అమిత్ చందోక్ తండ్రి సత్యపాల్ చందోక్**, డి.నం.503 &504, ప్రభుఛాయా అపార్ట్‌మెంట్స్, వినాయక్‌నగర్, నిజామాబాద్, 4) **శ్రీమతి ప్రియా చందోక్ భర్త శ్రీ అమిత్ చందోక్**, డి.నం.503 &504, ప్రభుఛాయా అపార్ట్‌మెంట్స్, వినాయక్‌నగర్, నిజామాబాద్, 5) **శ్రీ అమిత్ చందోక్ తండ్రి సత్యపాల్ చందోక్**, ఫ్లాట్ నం.503 &504, ప్రభుఛాయా అపార్ట్‌మెంట్స్, వినాయక్‌నగర్, నిజామాబాద్, 6) **శ్రీమతి షీతల్ చందోక్ భర్త శ్రీ ఆశీష్ చందక్**, డి.నం.503 &504, ప్రభుఛాయా అపార్ట్‌మెంట్స్, వినాయక్‌నగర్, నిజామాబాద్, 7) **శ్రీ ఆశీష్ చందోక్ తండ్రి సత్యపాల్ చందోక్**, ఫ్లాట్ నం. 503 & 504, ప్రభుఛాయా అపార్ట్‌మెంట్స్, వినాయక్‌నగర్, నిజామాబాద్.

స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: 31-12-2023 నాటికి **రూ. 3,43,79,929.72 పై. (రెండు భాగాలు)** మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

శ్రీ ఆశీష్ చందోక్కు చెంది ఉండి 44.75 చ.గజాల అవిభాజ్య వాటాతో మొత్తం బిల్టప్ ఏరియా 1897 చ.అ., నిజామాబాద్, వినాయక్‌నగర్, గణేష్ కాలనీ, రోడ్ నం. 5, బ్లాక్ నం.1, వార్డ్ నం.1లో సర్వే నం. 344, 345లో ఫ్లాట్ నం.లు 1,2,3,4, ప్రభుఛాయా అపార్ట్‌మెంట్స్, 4వ అంతస్తు, నివాస ఫ్లాట్ నం. 503 & 504. **సరిహద్దులు:** తూర్పు: స్టైయిర్ కేస్ మరియు ఫ్లాట్ నం. 502, పడమర: ఖాళీ, ఉత్తరం: కామన్ కారిడార్ మరియు శ్రీమతి జి. భాగ్యలక్ష్మి యొక్క ఫ్లాట్ నం.లు 505, 506, దక్షిణం: ఖాళీ.

గమనిక: ఆస్తి నం.2 రెండు ఖాతాలకు అనగా **M/s ఎలక్ట్రానిక్స్ బజార్ ప్లాజా & M/s ఎలక్ట్రానిక్స్ బజార్ ప్రీమియం**కు పొడిగించబడింది.

సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 9603/2002 @ జాయింట్ సబ్ రిజిస్ట్రార్, నిజామాబాద్.

గూగుల్ కో-ఆర్డినేట్స్: 18.662686,78.108167

రిజర్వు ధర: రూ. 42,09,000/- బయానా: రూ. 4,21,000/- బిడ్ పెంపుదల: రూ. 43,000/-

తదుపరి వివరాలకు సంప్రదించండి **9440865128**

ఇ-వేలం తేది మరియు సమయం: 29.05.2024న మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య

(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో). ఇ-వేలం వెబ్‌సైట్ : www.mstcecommerce.com

బయానా డాఖలు కొరకు ఆఖరి తేది ఇ-వేలం సమయం వరకు

పై ఆస్తుల తనిఖీ తేది & సమయం: 18-05-2024న మ॥ 01.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు **https:"www.unionbankofindia.co.in, https:"www.mstcecommerce.com/ auctionhome/ ibapi/index.jsp"**లో ఏర్పాటు చేయబడిన లింక్ మాడగలరు. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు కొరకు దర్శించండి: **https:" www.mstcecommerce.com/ auctionhome/ibapi/index.jsp".** ఆసక్తిగల బిడ్డరు **అధీకృత అధికారులు,** 249/3RT, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, SR నగర్, హైదరాబాద్-500 038, తెలంగాణ వారిని సంప్రదించవచ్చును. మొబైల్ నం. **9849128898, 7032673653**

Scan Here
To get detailed information of properties

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

తేది: 03-05-2024
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, **NAZIA SULTANA W/O JAMEEL AHMED**, R/o. H.No.1-2-680,Rakasipet, Bodhan, (D) Nzb. Changed my name as **AAYESHA KAUSER** NTZ-324807

CHANGE OF NAME
★I, **MOHAMMAD ABDUL MUJEEB,S/O MOHAMMAD ABDUL MAQBUL**, R/o. H.No.1-5-118/9/1, Zirayath nagar, Armoor (D) NZB.CHANGED MY NAME AS **ABDUL MUJEEB S/O ABDUL MAQBOOL** NTZ-324809

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.